- మానవ మెదడు కణాలతో నియంత్రించే రోబో
- మనిషి తర్వాత రెండో సర్జన్ చీమలే!
- జార్ఖండ్ సీఎంగా మళ్లీ హేమంత్ సొరేన్
- బీహార్‌లో ఒకేరోజు కూలిన మూడు బ్రిడ్జిలు
- త్రీడీ హోలోగ్రామ్స్‌తో జపాన్ కరెన్సీ

..లోపలి పేజీల్లో



# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA



నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



గురువారం THURSDAY 4.7.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 29 ‖ వెల (Price) రూ.6.50 | త్రయోదశి

గురువారం, సూర్యోదయం: 5-46, సూర్యాస్తమయం: 6-55. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం కృష్ణ పక్షం తిథి: త్రయోదశి ఉదయం 5-54 వరకు, తదుపరి చతుర్దశి తెల్లవారుజామున 4-58 వరకు. నక్షత్రం: మృగశిర రాత్రి 3-54 వరకు. వర్జ్యం: రాత్రి 9-41 నుంచి రాత్రి 11-16 వరకు. రాహుకాలం: పగలు 1-58 నుంచి పగలు 3-37 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-09 నుంచి ఉదయం 11-01 వరకు, పునర్ దుర్ముహూర్తం పగలు 3-23 నుంచి సాయంత్రం 4-16 వరకు. అమృతకాలం: రాత్రి 7-11 నుంచి రాత్రి 8-46 వరకు. మాస శివరాత్రి.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




బుధవారం ఎర్రవల్లిలోని తన నివాసంలో జరిగిన బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తల సమావేశం సందర్భంగా బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌తో కార్యకర్త సెల్ఫీ

## తెర్లయిపోతున్న తెలంగాణ

- ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా కాంగ్రెస్ పాలన
- ఆ పార్టీకి ఓటేసి జనం నాలుక కరుచుకుంటున్నరు
- బీఆర్‌ఎస్ ప్రస్థానంలో ప్రతి అడుగు అద్భుతమే
- సమస్యలపై మనం పోరాడుతూనే ఉండాలి
- జనమే టార్చ్ పట్టుకొని బీఆర్‌ఎస్ కోసం వస్తరు

**బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తల భేటీలో కేసీఆర్**

హైదరాబాద్, జూలై 3 (నమస్తే తెలంగాణ): కేసీఆర్ మీద ద్వేషంతో, అసంబద్ధ ప్రకటనలతో, ప్రజా ఆకాంక్షలకు విరుద్ధంగా పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజులు త్వరలోనే వస్తాయని బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. తన చేష్టలతో తానే ప్రజలతో ఛీ కొట్టించుకోవటం 50 ఏండ్ల కాంగ్రెస్ వైఖరి అని తెలిపారు. కాంగ్రెస్ పాలనపై ప్రజలు విరక్తి చెందారన్న విషయం క్షేత్రస్థాయిలో కనిపిస్తున్నదని 2వ పేజీలో

# రేపటి నుంచే బదిలీలు

## ఉద్యోగ బదిలీలపై నిషేధం ఎత్తివేత.. 15 రోజుల్లోగా ప్రక్రియ పూర్తి

- ఒకేచోట రెండేండ్లు పనిచేసినవారికి అవకాశం
- నాలుగేండ్లకు మించి ఎవరూ కొనసాగవద్దు
- త్వరలో రిటైరయ్యేవారికి, స్పౌజ్‌లకు సడలింపు

**బదిలీల షెడ్యూల్ ఇలా..**

- జూలై 5-8 మధ్య బదిలీలకు అర్హులు, ఖాళీల జాబితాను రూపొందించి ప్రకటించడం.
- జూలై 9-12 మధ్య ఉద్యోగుల నుంచి ఆప్షన్లు స్వీకరించడం
- జూలై 13-18 మధ్య దరఖాస్తుల పరిశీలన, మాస్టర్ లిస్ట్ రూపొందించడం
- జూలై 19-20 మధ్య బదిలీ ఉత్తర్వులు విడుదల. అక్కడి నుంచి మూడు రోజుల్లోగా రిలీవ్ చేయడం.



**'317' ఉద్యోగుల పరిస్థితి ఏమిటి?**

బదిలీలపై నిషేధం ఎత్తివేతను స్వాగతిస్తున్నామని, అయితే జీవో 317 బాధిత ఉద్యోగులపై స్పష్టత ఇవ్వలేదని పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ పేర్కొన్నది. కమిటీకి సుమారు 50 వేల మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని అధ్యక్ష కార్యదర్శులు మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ గుర్తు చేశారు. కమిటీ త్వరగా సిఫారసులు ఇచ్చి, బాధిత ఉద్యోగులకు బదిలీల్లో సొంత జిల్లాలకు వెళ్లే అవకాశం కల్పించాలని కోరారు.

హైదరాబాద్, జూలై 3 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సాధారణ బదిలీలకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. గతంలో ఉన్న నిషేధాన్ని ఎత్తివేసింది. బదిలీ ప్రక్రియను ఈ నెల 5వ తేదీన ప్రారంభించి, 20వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించింది. ఈ మేరకు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. తిరిగి జూలై 21వ తేదీ నుంచి బదిలీలపై నిషేధం అమలవుతుందని పేర్కొన్నారు.

**బదిలీలకు మార్గదర్శకాలు**

- జూన్ 30 నాటికి ఒకేచోట కనీసం రెండేండ్ల సర్వీస్ పూర్తి చేసినవారు మాత్రమే బదిలీకి అర్హులు. స్పౌజ్ కేసులకు మాత్రం ఈ నిబంధన మినహాయింపు.
- ఒకేచోట నాలుగేండ్లకు మించి పనిచేసిన ప్రతి ఒక్కరినీ బదిలీ చేయాలని ఆదేశించింది. అయితే మరో ఏడాదిలో (2025 జూన్ 30) పదవీ విరమణ చేయబోయేవారికి మాత్రం సడలింపు ఇచ్చింది. అయితే వారు కోరుకుంటే మాత్రం బదిలీ చేయవచ్చని తెలిపింది.
- ఏ క్యాడర్‌లోనూ 40 శాతం మందికి మించి సిబ్బందిని బదిలీ చేయవద్దని స్పష్టం చేసింది.
- ఒక స్థానాన్ని ఒకరికంటే ఎక్కువ మంది ఉద్యోగులు కోరుకుంటే ఈ క్రమంలో ప్రాధాన్యం ఇవ్వాలని సూచించింది. 1) స్పౌజ్ కేసులు, 2) 2025 జూన్ 30వ తేదీలోగా రిటైర్ అయ్యేవారు, 3) 70 శాతం వైకల్యం కలిగిన ఉద్యోగులు, 4) బుద్ధిమాంద్యం కలిగిన చిన్నారుల తల్లిదండ్రులు, 5) వితంతువులు, 6) దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్నవారు, 8) కఠిన ప్రదేశాల్లో (మారుమూల, గిరిజన ప్రాంతాలు, సమస్యాత్మక ప్రాంతా లు వంటివి) దీర్ఘకాలంగా పనిచేస్తున్నవారికి ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నది.
- వ్యక్తిగత, వైద్య కారణాల బదిలీలను హెచ్‌వోడీలు నిశితంగా పరిశీలించాలి. ప్రభుత్వానికి నివేదిక అందించాలి.
- అన్ని విభాగాల్లో, అన్ని క్యాడర్ల ఉద్యోగులకు బదిలీలు వర్తిస్తాయి. బదిలీ కాలాన్ని గణించేటప్పుడు పనిచేసే గ్రామం/పట్టణాన్ని 6వ పేజీలో

ఇన్‌సైడ్.. స్పెషల్స్

## ఇన్సులిన్ వారానికోసారే



మధుమేహ వ్యాధిగ్రస్తులకు గుడ్‌న్యూస్

రోజూ ఇన్సులిన్ ఇంజక్షన్‌కు బైబై

మధుమేహంతో బాధపడేవారు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించుకోవడానికి రోజూ ఇన్సులిన్ ఇంజెక్షన్ తీసుకోవాల్సి ఉంటుంది. ఒక్కరోజు మిస్ అయినా డేంజరే. ఇలాంటి వారికి డెన్మార్క్ ఫార్మా కంపెనీ నోవో నోర్డిస్క్ శుభవార్త చెప్పింది. రోజుకు బదులు వారానికోసారి ఇచ్చే ఇన్సులిన్ ఇంజెక్షన్ 'ఐకోడెక్'ను ఈ సంస్థ అభివృద్ధి చేసింది. 7

## దేశంలో టైర్ల సంక్షోభం



పడిపోయిన రబ్బర్ నిల్వలు

హీవియా చెట్లను నరికేయడంతో కష్టాలు 10

దేశంలో టైర్ల సంక్షోభం తీవ్రస్థాయికి చేరింది. గోదాముల్లో సహజ రబ్బరు నిల్వలు గతంలో ఎన్నడూ లేనంతస్థాయిలో పడిపోవడంతో తయారీ ప్లాంట్లలో టైర్ల ఉత్పత్తి దాదాపుగా నిలిచిపోయే పరిస్థితి వాటిల్లింది. ఇది ఇలాగే కొనసాగితే టైర్ల ధరలు భారీగా పెరిగిపోయే ప్రమాదమున్నదని వాహన తయారీదారుల సంఘం 'ఆత్మ' ఆందోళన వ్యక్తం చేస్తున్నది.

# బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులు

- ప్రజాసమస్యలపై గొంతెత్తిన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై క్రిమినల్ కేసు
- విధులకు ఆటంకం కలిగించారని కరీంనగర్ వన్‌టౌన్‌లో ఎఫ్‌ఐఆర్
- ప్రొటోకాల్‌పై ప్రశ్నించినందుకు ఎమ్మెల్యే కోవ లక్ష్మిపై కాంగ్రెస్ కేసు
- ప్రశ్నిస్తే కేసులు పెట్టడమేనా ప్రజాపాలన?: కేటీఆర్, హరీశ్ ఫైర్



కోవ లక్ష్మి



కౌశిక్ రెడ్డి

కరీంనగర్, జూలై 3 (నమస్తే తెలంగాణ): కరీంనగర్ జడ్పీలో ప్రజల సమస్యలపై ప్రశ్నించిన పాపానికి హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదైంది. మంగళవారం జరిగిన కరీంనగర్ జిల్లా పరిషత్తు సమావేశంలో ప్రభుత్వ అధికారుల విధులకు ఎమ్మెల్యే ఆటంకం కలిగించారని పేర్కొంటూ కరీంనగర్ జడ్పీ సీఈవో శ్రీనివాస్ వన్‌టౌన్‌లో మంగళవారం రాత్రి ఫిర్యాదు చేశారు. దాంతో కౌశిక్‌రెడ్డిపై బీఎన్‌ఎస్ యాక్ట్ సెక్షన్ 221, 126 (2) ప్రకారం పోలీసులు మంగళవారం అర్ధరాత్రి క్రిమినల్ కేసు నమోదు చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి.. సీఈవో ఫిర్యాదును నిరసిస్తూ సదరు అధికారే తమ విధులు, హక్కులకు ఆటంకం కల్పించారంటూ మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌తో కలిసి బుధవారం జడ్పీ సీఈవోపై కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతికి లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. జడ్పీలో ఆహ్వానితుడిగా తాను సమావేశానికి హాజరై ప్రజాసమస్యలను ప్రస్తావించే సమయంలో తన విధులను ఆటంకపరిచిన జడ్పీ సీఈవో శ్రీనివాస్‌పై చర్యలు తీసుకోవాలని తన ఫిర్యాదులో డిమాండ్ చేశారు. ఫిర్యాదుపై సీపీ సానుకూలంగా 2వ పేజీలో



ముంబైలో అదానీ కంపెనీ కరెంటు బిల్లులను మీడియా ఎదుట తగలబెడుతున్న వినియోగదారులు (ఫైల్)

## బిల్లింగ్ అంటూ వచ్చి.. కరెంటును చెరబట్టి!

ఇదీ ముంబైలో అదానీ కహానీ

**'పవర్' ప్రైవేటీకరణలో తొలి అడుగు**

- హైదరాబాద్‌లో కరెంటు బిల్లింగ్ అదానీకి! 6
- 2008లో ముంబైలోనూ ఇలాగే చొరబాటు
- క్రమంగా 7 ప్రధాన డివిజన్లపై గుత్తాధిపత్యం
- టారిఫ్ పెంచుతూ, సేవా రుసుము పేరిట వాత
- భవిష్యత్తులో మనకూ తప్పని ముప్పు: విశ్లేషకులు

# ముఖ్యమంత్రి రేవంత్‌కు ముకుతాడు

- క్యాబినెట్ విస్తరణ, పీసీసీ చీఫ్ ఎంపిక వాయిదా
- అధిష్ఠానం వద్ద మాట నెగ్గించుకున్న సీనియర్లు

- రాజగోపాల్‌కు మంత్రి పదవి ఎందుకివ్వాలి?
- అట్లయితే నా భార్యకు కూడా ఇవ్వాలి: ఉత్తమ్
- ప్రేమ్‌సాగర్ కాకుండా వివేక్‌కు పదవా?: భట్టి
- దానంను క్యాబినెట్లోకి ఎట్ల తీసుకుంటరు?
- సీనియర్లను డమ్మీ చేసి సీతక్కకు హోమ్ శాఖా?
- ఢిల్లీలో నిలదీసిన రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యనేతలు
- ఆ వాదనతో ఏకీభవించిన హైకమాండ్ పెద్దలు

హైదరాబాద్, జూలై 3 (నమస్తే తెలంగాణ): మంత్రివర్గ విస్తరణకు అన్ని ఏర్పాట్లు చేసుకొని గురువారం ముహూర్తం కూడా పెట్టుకున్న పీసీసీ అధినేత, సీఎం రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ అధిష్ఠానం షాక్ ఇచ్చింది. మంత్రివర్గ విస్తరణ, పీసీసీకి కొత్త అధ్యక్షుడి ఎంపికపై ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఈ రెండు ప్రక్రియలను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్టు పార్టీ 5వ పేజీలో

## 6 గ్యారెంటీలను అమలు చేస్తున్నం

- త్వరలో రుణమాఫీని నిలబెట్టుకుంటాం.. రైతు భరోసాపై అసత్య ప్రచారాలు 5
- అర్హులందరికీ పెట్టుబడి సాయం.. మార్గదర్శకాల కోసమే మంత్రివర్గ ఉపసంఘం
- ప్రజాభిప్రాయం, అసెంబ్లీలో చర్చించాకే నిర్ణయం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

## వాడుకుని వదిలేస్తే జైలే!



శారీరకంగా కలిసి ముఖం చాటేస్తే పదేండ్ల జైలు

చర్చనీయాంశంగా బీఎన్‌ఎస్ సెక్షన్ 69

ఇండియన్ పీనల్ కోడ్‌కు బదులు కొత్తగా అమల్లోకి వచ్చిన భారతీయ న్యాయ సంహితలోని ఒక సెక్షన్‌పై న్యాయ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బీఎన్‌ఎస్‌లోని సెక్షన్ 69 ప్రకారం.. స్త్రీ, పురుషుల మధ్య సంబంధం విఫలమైతే పురుషుడు వేధింపులకు గురయ్యే అవకాశం ఉందని, పదేండ్ల పాటు జైలులో ఉండాల్సిన పరిస్థితి కూడా రావొచ్చని చెప్తున్నారు. 7

## స్మోకింగ్ ఇలా ఆపండి!



చికిత్స, కౌన్సెలింగ్‌పై డబ్ల్యూహెచ్‌వో తొలిసారి మార్గదర్శకాలు

ధూమపానం మాన్పించేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ తొలిసారి మార్గదర్శకాలను జారీచేసింది. పేద, మధ్యస్థాయి ఆదాయం గల దేశాలను దృష్టిలో ఉంచుకొని, తక్కువ వైద్య ఖర్చుతో ధూమపానం నుంచి బయటపడే మార్గాలను ఇందులో వివరించింది. డిజిటల్ సాధనాలు, కౌన్సెలింగ్‌ను ఉపయోగించాలని ప్రభుత్వాలకు సూచించింది. 10


## కూత బంద్ అయ్యింది!!




ఆర్థిక కష్టాల్లో చిక్కుకుని నాలుగేండ్లకే మూతపడిన దేశీయ స్టార్టప్

ఎక్స్(గతంలో ట్విట్టర్)కు ప్రత్యామ్నాయంగా మారుతున్నదని నరేంద్ర మోదీ సర్కార్ ఊదరగొట్టిన ఈ దేశీయ సోషల్ మీడియా 'కూ' యాప్ ప్రస్తుతం ఆర్థిక సుడిగుండంలో చిక్కుకొని తన సేవలను మధ్యలోనే నిలిపివేసింది. ఎలాంటి ఆర్థిక సహాయం అందకపోవడంతో యాప్‌ను నిలబెట్టేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని వ్యవస్థాపకులు తెలిపారు. 8

## 80 వేలు దాటిన సెన్సెక్స్



చారిత్రక స్థాయిని తాకిన బీఎస్‌ఈ ప్రధాన సూచీ సెన్సెక్స్

బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ ప్రధాన సూచీ సెన్సెక్స్ మరో చారిత్రక స్థాయిని తాకింది. తొలిసారి 80,000 మార్కు పైకి వెళ్లింది. గరిష్ఠంగా 80,074.30 వద్దకు చేరింది. అయితే మదుపరుల అమ్మకాల ఒత్తిడితో రికార్డు స్థాయిని నిలుపుకోలేకపోయింది. అయినప్పటికీ 545.35 పాయింట్లు లేదా 0.69 శాతం ఎగిసి మునుపెన్నడూ లేనివిధంగా 79,986.80 వద్ద స్థిరపడింది. 8


యూఎస్‌లోని భారత విద్యార్థుల **ఇంటర్న్‌షిప్ కష్టాలకు చెక్!** ప్రత్యేక ప్లాట్‌ఫామ్ ప్రారంభించిన భారత రాయబార కార్యాలయం 7

**ఇక స్పెషల్ ఆఫీసర్ల పాలన** నేటి నుంచి మండలాల్లో, రేపటి నుంచి జడ్పీల్లో ఉత్తర్వులు జారీ చేసిన సర్కారు 5

నీట్ పేపర్ లీకేజీకి నిరసనగా **విద్యాసంస్థల బంద్ నేడు** 6



NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN

Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 70 | 107 | 187 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 129 | 213 |

Conditions Apply.

Issued in the interest of consumers


- భుజం కలిపిన నిందితుడు



రైతు ఆత్మహత్య ఘటనలో నిందితుడిగా ఉన్న కూరపాటి కిశోర్ డిప్యూటీ సీఎంతో దిగిన చిత్రం (ఫైల్)

- కాళ్లు పట్టుకున్న పిల్లలు



విచారణకు వచ్చిన తహసీల్దార్ రమేశ్ కాళ్లు పట్టుకుని వేడుకుంటున్న ప్రభాకర్ పిల్లలు, కుటుంబ సభ్యులు

# ఇంత జరిగినా కనికరించరా?

- ఆత్మహత్య చేసుకున్న ఖమ్మం రైతు ప్రభాకర్ కుటుంబం ఆవేదన
- రేవంత్ సర్కారు స్పందించడం లేదని వీరభద్రయ్య ఆక్రోశం
- దోషులను శిక్షించి బాధితుల్ని ఆదుకోవాలి : విపక్షాల డిమాండ్

ఖమ్మం, జూలై 3 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/చింతకాని : ఖమ్మంజిల్లా చింతకాని మండలం ప్రొద్దుటూరుకు చెందిన రైతు బోజెడ్ల ప్రభాకర్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, మృతికి కారకులను కఠినంగా శిక్షించాలని పలు రాజకీయపక్షాలు ముక్తకంఠంతో డిమాండ్ చేశాయి. ఖమ్మం జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కొండబాల కోటేశ్వరరావు, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రైతు సంఘం నాయకులు మలీదు నాగేశ్వరరావు, ఆవుల వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కోలేటి నాగేశ్వరరావు, పార్టీ 3వ పేజీలో

- నల్లగొండ కూలీలు సిద్దిపేటకు



నల్లగొండ జిల్లాలో ఆశించిన వర్షాలు పడక ఉపాధి పనులు లేకపోవడంతో సిద్దిపేట జిల్లాకు వలస వచ్చిన కూలీలు దుంపలపల్లి గ్రామంలో ఇలా వరినాట్లు వేస్తూ కనిపించారు

# ఐదేండ్లలోనే అతి తక్కువగా ధాన్యం కొనుగోలు

- ఈ యాసంగిలో భారీగా తగ్గిన సేకరణ
- గత ఏడాదితో పోలిస్తే 18 లక్షల టన్నుల తగ్గుదల
- సాగు విస్తీర్ణం తగ్గకున్నా... కొనుగోళ్లలో తగ్గింపు
- ప్రభుత్వం, పౌరసరఫరాల శాఖ నిర్లక్ష్యమే కారణం
- కేంద్రాలు పెట్టినా.. కొనుగోళ్లు ప్రారంభించలేదు

హైదరాబాద్, జూలై 3 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లను తగ్గించివేసింది. గత యాసంగిలో జరిపిన ధాన్యం కొనుగోళ్లు ఐదేండ్ల కనిష్ఠానికి పడిపోయినట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. వరి సాగు విస్తీర్ణంలో తగ్గుదల లేకపోయినప్పటికీ ధాన్యం కొనుగోళ్లు మాత్రం తగ్గిపోయాయి. 2019-20లో 64.16 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు జరగగా, తాజాగా 2023-24 యాసంగి (ప్రస్తుత సీజన్)లో పౌరసరఫరాల సంస్థ 10వ పేజీలో

## గిరిజన రైతు ఆత్మహత్య

నిర్మల్ జిల్లాలో ఘటన 10

## మరో నేత కార్మికుడి ఆత్మహత్య

ఉపాధిలేక బతుకుబరువై.. 10